www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
తెలంగాణ దిక్సూచి
గురువారం 16, ఏప్రిల్ 2026



# భానుడి భగ భగ

- జిల్లాలో మండుతున్న ఎండలు
- రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు
- వడగాల్పులతో జనం బెంబేలు



**యాదాద్రి భువనగిరి/ అక్షిత బ్యూరో:** జిల్లాలో భానుడు భగ్గుమంటున్నాడు. ఏప్రిల్ మధ్యలో ఉండగానే సూర్యుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. గత రెండు మూడు రోజులుగా ఎండ తీవ్రత ఊహించని స్థాయికి చేరుకుంది. జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 43 డిగ్రీల మార్కును దాటేశాయి.జిల్లా వ్యాప్తంగా వీస్తున్న వడగాల్పులతో ప్రజలు మిగతా.. 2లో

# నీకింత... నాకింత?



- కాసుల కక్కుర్తితో అక్రమ భవంతులు?
- అక్రమ నిర్మాణాలకు అడ్డేది?
- కొంపల్లి సర్కిల్‌లో యదేచ్ఛగా అక్రమ భవంతులు
- టౌన్ ప్లానింగ్ ఉన్నట్టా లేనట్లా?
- పరదాల చాటున అక్రమ నిర్మాణాలు
- నోటీసులతో కాలయాపన ముడుపులతో సరిపెడుతున్నట్లేనా..?
- ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు
- టౌన్ ప్లానింగ్ అధికారుల తీరుపై విమర్శలు




**మేడ్చల్, అక్షిత బ్యూరో:**
అధికారుల పర్సంటేజీలతో అక్రమ భవంతులకు అడ్డు అదుపు లేకుండా పోతుంది. నీకింత నాకింత అన్న చందంగా టౌన్ ప్లానింగ్ అధికారుల తీరుతో ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతుంది. కాసుల కక్కుర్తితో అక్రమ భవంతుల నిర్మాణం యదేచ్ఛగా సాగుతుంది.

కొంపల్లి సర్కిల్ లో యదేచ్ఛగా అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు,అక్రమ నిర్మాణాలపై కన్నెత్తి చూడడం లేదు,కాసులకు కక్కుర్తి పడుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణదారులకు పరోక్ష సహకారం అందిస్తున్నట్లు ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి,కొంపల్లి సర్కిల్ లో ఉన్నతాధికారుల సమన్వయలోపం ఇక్కడ అక్రమ నిర్మాణదారులకు కలిసొచ్చే అంశంగా మారింది. జి ప్లస్ 3 మున్సిపల్ అనుమతులు పొందిన నిర్మాణదారులు పరదాల చాటున జి ప్లస్ 5 బహుళ అంతస్తులు నిర్మిస్తూ అధికారులకు సవాల్ విసురుతున్నారు,కొంపల్లి సర్కిల్ లోని సుభాష్ నగర్ డివిజన్,సాయి బాబానగర్ డివిజన్ తోపాటు జయభేరి కాలనీ దూలపల్లి డివిజన్,అపర్ణా ఫామ్ మెడోస్ ప్రాంతాల్లో జోరుగా అక్రమ నిర్మాణాలు సాగుతున్న అధికారులు సంబంధం లేనట్లుగా వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తుంది.

**పరదాల చాటున అక్రమ నిర్మాణాలు..**

అధికారుల సమన్వయ లోకం..నిర్మాణదారులకు కలిసొచ్చే అంశం...

కొంపల్లి సర్కిల్‌లో అధికారుల సమన్వయ లోపం కొట్టిచ్చినట్లు కనబడుతుంది. టౌన్ ప్లానింగ్ ఏసీపీ సమాధానాలు దాట వేస్తుండడం, డిప్యూటీ కమీషనర్ ను వివరణ కోరితే మిగతా.. 2లో

# రహదారి భద్రత ప్రాణ రక్షణ



- రహదారి భద్రత అందరి బాధ్యత
- మంత్రి పొన్నం ప్రభాకర్
- ఆదిలాబాద్‌లో ఘనంగా రహదారి భద్రత అవగాహన
- విద్యార్థులతో భారీ మానవహారం
- బైక్ ర్యాలీని ప్రారంభించిన మంత్రి

**అక్షిత ప్రతినిధి/ అదిలాబాద్:** రహదారి నిబంధనలు పాటించడం కేవలం చట్టం కోసం కాదని, అది మన ప్రాణాలకు రక్షణ కవచమని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి మిగతా.. 2లో

## పట్టణాల్లో మౌలిక సదుపాయాల కల్పించేందుకే

# అర్బన్ ఛాలెంజ్ ఫండ్

- వీడియో కాన్ఫరెన్స్‌లో కేంద్ర గృహా నిర్మాణ,పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ద్వారా కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్



**కరీంనగర్, అక్షిత బ్యూరో:**
పట్టణాల రూపు రేఖలు మార్చి,మౌలిక సదుపాయాలను మెరుగు పరిచే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం "అర్బన్ ఛాలెంజ్ ఫండ్" పథకానికి శ్రీకారం చుట్టిందని కేంద్ర గృహా నిర్మాణ,పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ వెల్లడించారు.కేంద్ర గృహా మిగతా.. 2లో



# నీకింత... నాకింత?

**మొదటి పేజీ తరువాయి..**

సంబంధం లేనట్లుగా వ్యవహరించడం అధికారుల సమన్వయ లోపానికి అద్దంపడుతుంది. టౌన్ ప్లానింగ్ ఏసీపీ,డిప్యూటీ కమీషనర్ ఎవరికి వారే అన్నట్లుగా వ్యవహరిస్తుండడంతో అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట పడడం లేదంటూ ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### ఏసీపీ దాడులు నిర్వహిస్తున్న ఆగని అక్రమ నిర్మాణాలు

మున్సిపల్ ఆదాయానికి వెన్నముఖలాంటి టౌన్ ప్లానింగ్‌లో అవినీతి కంపుకొడుతుంది,అవినీతి అధికారులే లక్ష్యంగా వరుసగా ఎసిబి దాడులు జరుతున్నా వారి తీరు మారడం లేదు.అక్రమ నిర్మాణదారుల నుండి అందినకాడికి దండుకుంటూ సర్కిల్ ఆదాయానికి గండికొడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

# భానుడి భగ భగ

**మొదటి పేజీ తరువాయి..**

ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఉదయం 9 గంటల నుంచే ఎండ వేడి మొదలవుతుంది. మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు కాలు బయట పెట్టలేని పరిస్థితి ఏర్పడింది. ప్రధాన రహదారులు, వ్యాపార సముదాయాలు జనం లేక వెలవెలబోతున్నాయి. మధ్యాహ్నం వేళ రోడ్లన్నీ ఖాళీగా దర్శనం ఇస్తున్నాయి. వేడి గాలుల కారణంగా వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

### జాగ్రత్తలు పాటించాలి

పెరుగుతున్న ఉష్ణోగ్రతల నేపథ్యంలో జిల్లా ఆరోగ్య శాఖ అప్రమత్తమైంది.



వడదెబ్బ తగలకుండా ప్రజలు ఈ కింది జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. ఓఆర్ఎస్, మజ్జిగ, నిమ్మరసం వంటివి అధికంగా తీసుకోవాలి. అత్యవసర పనులు ఉంటే ఉదయం 10 గంటల లోపు లేదా సాయంత్రం 5 గంటల తర్వాతే చూసుకోవాలి. ఎవరైనా స్పృహ కోల్పోయినా లేదా విపరీతమైన జ్వరంతో బాధపడినా వెంటనే నీడలోకి చేర్చి తడి బట్టతో ఒళ్లు తుడవాలి.

### రానున్న రోజుల్లో మరింత ముప్పు

రాబోయే వారం రోజుల పాటు ఎండ తీవ్రత ఇలాగే ఉంటుందని, ఉష్ణోగ్రతలు మరో 1 నుంచి 2 డిగ్రీలు పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది. ప్రజలు అప్రమత్తంగా ఉండి, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు ప్రజలకు సూచిస్తున్నారు.

# యువత ప్రాణాలు అమూల్యం...

## రోడ్డు భద్రతా నియమాలు తప్పనిసరి.

## కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం

**కరీంనగర్, అక్షిత బ్యూరో:**



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక'లో భాగంగా బుధవారం కరీంనగర్ జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో స్థానిక శాతవాహన యూనివర్సిటీలో అరైవ్ అలైవ్ రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. రెవెన్యూ, మున్సిపల్, రవాణా శాఖల సమన్వయంతో నిర్వహిస్తున్న ఈ రోడ్డు భద్రతా వారోత్సవాల 3వ రోజు కార్యక్రమానికి జిల్లా పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ ఈ నెల 13 నుండి 18 వరకు కమిషనరేట్ వ్యాప్తంగా రోడ్డు భద్రతా వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదాల్లో అధిక శాతం యువతే ప్రాణాలు కోల్పోవడం ఆందోళన కరమని, దీనిని అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ డిఫెన్సివ్ డ్రైవింగ్ అలవాటు చేసుకోవాలని సూచించారు.ప్రమాదాలకు కారణం ఎక్కువ మానవ తప్పిదాలేనన్నారు. హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించకపోవడం, డ్రంక్ అండ్ డ్రైవ్, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం, అపసవ్య మార్గాల్లో ప్రయాణించడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. జిల్లాలో గతేడాది 200 మంది రోడ్డు ప్రమాదాల్లో మరణించగా, అందులో ద్విచక్ర వాహనదారులే ఎక్కువ. పోలీసుల కఠిన చర్యల వల్ల ప్రమాదాల రేటు 17 శాతం తగ్గిందని తెలిపారు.ప్రభుత్వ ప్రోత్సాహంతో ఎంపిక చేసిన ఆసుపత్రుల్లో రూ. 1.5 లక్షల వరకు ఉచిత నగదు రహిత చికిత్స



అందుబాటులో ఉంది. హిట్ అండ్ రన్ బాధితులకు కూడా ఆర్థిక సాయం అందుతుందన్నారు. రహ వీర్ పథకం ద్వారా ప్రమాదం జరిగిన 'గోల్డెన్ అవర్'లో బాధితులను ఆసుపత్రికి చేర్చిన వారికి ప్రభుత్వం రూ.25 వేల బహుమతి అందజేయడం జరుగుతుందని చెప్పారు.అనంతరం విద్యార్థులకు సైబర్ నేరాలు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాలు, ర్యాగింగ్ నిరోధక చట్టాలపై సిపి అవగాహన కల్పించారు. శాతవాహన విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ యు. ఉమేష్ కుమార్ మాట్లాడుతూ తమ విద్యాలయ ప్రాంగణం డ్రగ్ ఫ్రీగా ఉందని, ర్యాగింగ్ నిరోధానికి ప్రత్యేక కమిటీ పనిచేస్తోందని తెలిపారు. వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు క్యాంపస్ అంతటా స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం పలువురు విద్యార్థులకు యూనివర్సిటీ వీసీ ఉచితంగా హెల్మెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి స్టేషన్ అధికారి (ట్రైనీ ఐపీఎస్) సోహం సునీల్, ఇన్స్పెక్టర్ బిల్లా కోటేశ్వర్, రిజిస్ట్రార్ సతీష్ కుమార్ అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# పట్టణాల్లో మౌలిక సదుపాయాల కల్పించేందుకే అర్బన్ ఛాలెంజ్ ఫండ్

**మొదటి పేజీ తరువాయి..**

నిర్మాణ, పట్టణ వ్యవహారాలశాఖ ఆద్వర్యంలో బుధవారం రోజు వీడియో కాన్ఫరెన్స్ జరిగింది. కరీంనగర్ నగరపాలక సంస్థ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో కమీషనర్ ప్రఫుల్ దేశాయ్, డిప్యూటీ కమీషనర్లు వేణు మాధవ్, ఖాధర్ మొహియుద్దీన్, ఎస్ఈ రాజ్ కుమార్, ఇంజనీరింగ్ విభాగం ఈఈ, డీఈలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్బన్ ఛాలెంజ్ ఫండ్ (యూసిఎఫ్) పథకానికి సంబంధించి కేంద్ర గృహ నిర్మాణ పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ అన్ని రాష్ట్రాల మున్సిపల్ శాఖకు మార్గదర్శకాలను విడుదల చేస్తూ పథకం నియమ నిబంధనలు, ప్రాజెక్టుల గుర్తింపు, నిధుల సమీకరణ, వాటి వియోగం తదితర అంశాలపై దిశా నిర్దేశం చేశారు. ప్రభుత్వ గ్రాంట్ల పై ఆధారపడకుండా మార్కెట్ నిధుల సమీకరణ దిశగా పట్టణాలు, నగరాలను ప్రోత్సహించడానికి ఈ పథకం రూపొందించడం జరిగింది.అర్బన్ ఛాలెంజ్ ఫండ్ ద్వారా పట్టణాల్లో చేపట్టబోయే ప్రాజెక్టులపై మూడు ప్రధాన విభాగాలుగా విభజించి పలు సలహాలు సూచనలు చేశారు. పట్టణాల అభివృద్ధి లో విప్లవాత్మక మార్పులు తెచ్చేలా మున్సిపల్ శాఖలు చర్యలు తీసుకోవాలని, ప్రాజెక్టులకు ప్రణాళికలు రూపొందించాలని, ఆదేశించారు. ఈ సంధర్భంగా కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ మాట్లాడుతూ మున్సిపాలిటీలు, నగరపాలక సంస్థలు తమ సొంత ఆధాయ వనరులను పెంచుకోవాలని సూచించారు. ప్రాజెక్టులను ప్రాధాన్యతగా ఛాలెంజ్ మోడ్ లో ఎంపిక చేసి పారదర్శకమైన సంస్కరణలు అమలు చేయాలన్నారు. ప్రతిపాదనలు మాత్రమే కాకుండా ఆదాయాన్ని సృష్టించే ప్రాజెక్టులను గుర్తించాలని స్పష్టం చేశారు.

# రహదారి భద్రత ప్రాణ రక్షణ



**మొదటి పేజీ తరువాయి..**

పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో రవాణా శాఖ ఆధ్వర్యంలో ప్రజా పాలనా– ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించిన అరైవ్ అలైవ్, రహదారి భద్రత అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ట్రాఫిక్ నియమాలపై సమాజంలో అవగాహనా పెంపొందించడంలో విద్యార్థుల పాత్ర కీలకమని అన్నారు. దేశంలో సహజ మరణాల కంటే, రోడ్డు ప్రమాదాల వల్ల ప్రాణాలు కోల్పోతున్న వారే ఎక్కువగా ఉండటం అత్యంత ఆవేదన కలిగించే అంశమని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రభుత్వం నాలుగు ప్రధాన అంశాలపై దృష్టి సారించిందని మంత్రి వివరించారు.

ప్రజల్లో అవగాహన కల్పించడం, రహదారుల నిర్మాణం, లోపాల సవరణ, నిబంధనల కఠినంగా అమలు చేయడం, ప్రమాదం జరిగిన వెంటనే వైద్యం అందించేలా చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా 25 నుంచి 40 ఏళ్ల మధ్య వయస్సు గల వారు అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, రాంగ్ రూట్ ప్రయాణం వల్ల ప్రమాదాలకు గురవుతున్నారని ఆయన హెచ్చరించారు. హెల్మెట్, సీటు బెల్టు ధరించడం వల్ల ప్రాణాపాయం నుంచి తప్పించుకోవచ్చని, నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. స్థానిక ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ.. యువత వేగాన్ని నియంత్రించుకోవాలని, మద్యం సేవించి వాహనాలు నడపడం ఆత్మహత్యతో సమానమని అన్నారు. ప్రజల్లో మార్పు వచ్చినప్పుడే పోలీసు, రవాణా శాఖల కృషి ఫలిస్తుందని పేర్కొన్నారు.

కార్యక్రమం ప్రారంభానికి ముందు స్టేడియం మైదానంలో పాఠశాల విద్యార్థులతో కలిసి మంత్రి 'హెల్మెట్ – సేవ్ లైవ్స్ ఆకారంలో భారీ మానవహారాన్ని నిర్వహించారు. విద్యార్థులు రహదారి భద్రతపై నినాదాలు చేస్తూ ప్రజల్లో చైతన్యం నింపారు. అనంతరం యువతకు లెర్నింగ్ లైసెన్స్‌లను, డ్రైవర్లకు ఉచితంగా కళ్లద్దాలను మంత్రి పంపిణీ చేశారు.

అనంతరం మంత్రి స్టేడియం ఆవరణలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఇందిరా ప్రియదర్శిని స్టేడియం నుంచి అంబేద్కర్ చౌక్ వరకు నిర్వహించిన భారీ బైక్ ర్యాలీని మంత్రి ప్రారంభించడమే కాకుండా, స్వయంగా పాల్గొని ఉత్సాహ పరిచారు. అనంతరం అంబెడ్కర్ చౌక్ లో రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి పాల్గొని వాహనదారులకు హెల్మెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ వికాస్ రాజ్, ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష, గ్రంథాలయ సంస్థ ఛైర్మెన్ మల్లెపూల నర్సయ్య, జిల్లా ఇంచార్జి కలెక్టర్ యువరాజు మర్మాట్, ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్ రాజేశ్వర్, ఆర్డీఓ స్రవంతి, రవాణా శాఖ డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ పి. రవీందర్ కుమార్, మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ ఎస్. శ్రీనివాస్, అసిస్టెంట్ మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ కె. హరీంద్ర కుమార్, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## సీపిఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరించాలని అంబేద్కర్ విగ్రహానికి వినతి

**-టీజీ సిపిఎస్ ఇయు రాష్ట్ర కోశాధికారి సనాతన బాలస్వామి**

**నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి:** నాగర్ కర్నూల్ జిల్లాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి సిపిఎస్ రద్దుచేసి ఓ పి ఎస్ పునరుద్ధరించాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇచ్చిన టీజీ సిపిఎస్ ఇయు రాష్ట్ర కోశాధికారి సనాతన బాలస్వామి

సనాతన బాలస్వామి మాట్లాడుతూ ఒకటి సెప్టెంబర్ 2004 నుండి ఉద్యోగాలు సంపాదించినటువంటి వారికి కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ను



బలవంతంగా వారిపై రుద్దారని, రిటైర్డ్ ఉద్యోగుల లేదా చనిపోయిన ఉద్యోగుల వారి కుటుంబాలు చాలా దౌర్భాగ్యమైనటు వంటి స్థితిలో ఉన్నాయని అన్నారు అంబేద్కర్ రచించినటు వంటి రాజ్యాంగం ప్రకారం ఉద్యోగులందరూ సమానమేనని వారికి సమానమైనటువంటి పెన్షన్ ఉండాలని రాజ్యాంగంలో రాయబడింది, దానికి భిన్నంగా కొంతమంది ఉద్యోగులకు పాత పెన్షన్ అని మరికొంతమంది ఉద్యోగులకు కొత్త పెన్షన్ అని ఉద్యోగులను కూడా పెన్షన్ రూపంలో వేరు చేయడం సరికాదన్నారు.

అంతే కాకుండా ఈ మధ్య కేంద్ర ప్రభుత్వం పెన్షన్ వ్యాలిడేషన్ యాక్ట్ 2025 కు తీసుకొని వచ్చి దాదాపు కోటి మంది పెన్షనర్ల జీవితాల్లో చీకటి నింపుతుందని ఈ సందర్భంగా అన్నారు. తక్షణమే కేంద్రం పెన్షన్ వ్యాలిడేషన్ యాక్ట్ 2025 ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇచ్చిన వారిలో రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు సందీప్ కుమార్, సుబయ్య, జిల్లా నాయకులు సుదర్శన్ పాండు రామాంజనేయులు విష్ణు శివ కర్ణయ్య తదితర సిపిఎస్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఢిల్లీ సీఎం రేఖ గుప్త సమక్షంలో బచ్చు రామకృష్ణ జన్మదిన వేడుకలు

**కల్వకుర్తి, అక్షిత ప్రతినిధి:** తిరుమలలో ఆర్యవైశ్య మహాసభ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ జన్మదిన వేడుకలలో ఢిల్లీ సీఎం రేఖగుప్త సమక్షంలో ఘనంగా జన్మదిన వేడుకలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఢిల్లీ సీఎంను బచ్చు రామకృష్ణ శాలువాలతో ఘనంగా సన్మానించి పుష్ప గుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు యన్నం భూపతిరెడ్డి మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ టోల్ గేట్ నిర్వాహకులు శ్రీనివాస్ గౌడ్ ఆర్యవైశ్య సంఘం నాయకులు ఉప్పు ఆంజనేయులు మిరియాల రాజయ్య ఉన్నారు.



## డాడ నగర్ రామ్ నగర్‌లో అర్ధరాత్రి కరెంటు తిప్పలు

**కాగజ్నగర్, అక్షిత ప్రతినిధి:** కాగజ్ నగర్ మండలం కోసిని గ్రామ పంచాయతీ డాడనగర్ రామ్‌నగర్‌లో కరెంట్ కష్టాలు వెంటాడుతున్నాయి. పవర్ లేక రాత్రి సమయంలో దాడ నగర్ రాంనగర్‌లోని ప్రజలు విలవిల్లాడిపోతున్నారు. ఒకవైపు దంచికొడుతున్న ఎండలకు ఈ కరెంట్ లేక పోవడంతో గ్రామపంచాయతీ లోని జనం అల్లాడిపోతున్నారు. ఇంట్లో ఉండలేక, బయటికి రాలేక దోమల బెడదతో చిన్నపిల్లలకు నిద్ర లేఖ సతమతమైపోతున్నారు. ప్రతి రెండు లేదా మూడు రోజులకు ఇదే పరిస్థితి ఉందని గ్రామ ప్రజలు ఎంత చెప్పినా అధికారులు పట్టించుకోవడంలేదని ఫోన్ చేసినా రెస్పాండ్ కావాడం లేదు అని వాపోతున్నారు ఒక్కసారి రాత్రిపూట సైతం కరెంట్ లేక నిద్ర కూడా కరవవుతోంది.అని టార్చిలైట్ల వెలుతురులో పిల్లలకు పడుకోబెట్టాల్సిన పరిస్థితి వచ్చిందని కరెంట్ కోతలు ఏ రేంజ్‌లో ఉన్నాయో అర్థంచేసుకోవచ్చు. గంట కాదు, రెండు గంటలు కాదు, ఏకంగా ఆరు నుంచి ఏడు గంటలపాటు పవర్ ఉండడం లేదు అని. మరి, ఈ కరెంట్ కష్టాలకు కారణమేంటి? ఎందుకీ పరిస్థితి వచ్చింది అని గ్రామ ప్రజలు వాపోతున్నారు.





# సురక్షిత ప్రయాణమే ధ్యేయం

**కాజీపేట్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పి.వెంకన్న**

**కాజీపేట్, అక్షిత ప్రతినిధి:** వరంగల్ కమిషనరేట్ పరిధిలోని ఉర్సుగుట్ట జంక్షన్‌లో 'అరైవ్ అలైవ్' రోడ్డు భద్రతా కార్యక్రమంలో భాగంగా ప్రాణరక్షణే లక్ష్యంగా భారీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రోడ్డు భద్రతపై ఉర్సుగుట్ట వద్ద 600 మంది జ్యోతీరావ్ పూలే స్కూల్ విద్యార్థులతో మహా మానవహారం చెప్పటి యువతకు అవగాహన కల్పించారు. 'హెల్మెట్ ధరించండి - ప్రాణాలు నిలపండి' అను నినాదంతో భద్రతా చర్యల్లో భాగంగా ద్విచక్ర వాహనదారులకు ఉచితంగా హెల్మెట్ల పంపిణీ చేశారు. సురక్షిత ప్రయాణమే ధ్యేయంగా కాజీపేట్ ట్రాఫిక్ పోలీసుల ముందడుగు వేస్తు ఇన్స్పెక్టర్ పి. వెంకన్న నేతృత్వంలో విజయవంతముగా 'అరైవ్ అలైవ్'.లిలి కార్యక్రమం చెపట్టారు. ఈ కార్యక్రమానికి వరంగల్ కలెక్టర్ సత్య శారద, అడిషనల్ కలెక్టర్ విజయ, డీసీపీలు దారా కవిత, అంకిత్ కుమార్, ఏఎస్పీ శుభం ప్రకాష్, ఆర్డీవో శోభన్ బాబు, ఇన్స్పెక్టర్లు సుజాత, వెంకన్న, రమేష్, ఎమ్మార్వో ఇక్బాల్ పాల్గొన్నారు.

# 33 ఏళ్ల సుదీర్ఘ సేవలు అమోఘం...

**హోంగార్డు శ్రీధర్‌కు సీపీ గౌస్ ఆలం ఘన వీడ్కోలు**

**కరీంనగర్, అక్షిత బ్యూరో:** పోలీసు శాఖలో హోంగార్డుగా చేరి, మూడు దశాబ్దాలకు పైగా నిస్వార్థంగా సేవలందించిన మండ శ్రీధర్ పదవీ విరమణ సందర్భంగా బుధవారం కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌లో ఘనంగా వీడ్కోలు సభ నిర్వహించారు. కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ముఖ్య అతిథిగా హాజరై, శ్రీధర్‌ను శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా సీపీ గౌస్ ఆలం మాట్లాడుతూ, కరీంనగర్ కమిషనరేట్ పరిధిలోని హుజురాబాద్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహించిన మండ శ్రీధర్, తన 33 ఏళ్ల సుదీర్ఘ సర్వీసులో ఎంతో అంకితభావంతో పనిచేశారని కొనియాడారు. పోలీసు శాఖలో హోంగార్డుల పాత్ర కీలకమని, క్షేత్రస్థాయిలో వారు అందించే సేవలు వెలకట్టలేనివని పేర్కొన్నారు. పదవీ విరమణ పొందిన శ్రీధర్ శేష జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో గడవాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం పోలీస్ అధికారులు, సిబ్బంది సమక్షంలో శ్రీధర్‌కు పూలమాల వేసి ఘనంగా సన్మానించారు. తన సర్వీసు కాలంలో తోటి సిబ్బందితో స్నేహపూర్వకంగా ఉంటూ, విధుల్లో క్రమశిక్షణ పాటించిన శ్రీధర్‌ను పలువురు అధికారులు అభినందించారు. ఈ వీడ్కోలు కార్యక్రమంలో ఏఆర్ ఏసీపీ ప్రతాప్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ (హోంగార్డ్) శ్రీధర్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ రవి, కమిషనరేట్‌కు చెందిన ఇతర పోలీసు అధికారులు, హోంగార్డులు పాల్గొన్నారు.



## పేద ప్రజలకు సేవలందించడమే

# ఆలయ ఫౌండేషన్ లక్ష్యం...

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఫౌండేషన్ సభ్యులు తీట్ల రమేష్**

**కరీంనగర్, అక్షిత బ్యూరో:** పేద ప్రజలకు అవసరమైన విద్య, వైద్య సదుపాయాలకు సంబంధించిన సేవలందించడమే ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరి మార్గదర్శనంలో నడుస్తున్న ఆలయ ఫౌండేషన్ లక్ష్యమని ఉమ్మడి కరీంనగర్ జిల్లా సభ్యులు తీట్ల రమేష్ బాబు పేర్కొన్నారు. తిమ్మాపూర్ మండలం మొగిలిపాలెం గ్రామానికి చెందిన నక్క మొండయ్య భార్య లక్ష్మికి గతంలో అనారోగ్యం వల్ల శస్త్ర చికిత్స ద్వారా మోకాలుపై వరకు తొలగించారు.

ఆలయ ఫౌండేషన్ సిఈఓ కీర్తి నాగార్జున ద్వారా హైదరాబాద్ కు వెళ్లిన లక్ష్మికి ఇటీవల కృత్రిమ కాలు అమర్చడం జరిగింది. బుధవారం మొగిలిపాలెం వచ్చిన సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ ఫౌండేషన్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కంటి పరీక్షలు, శస్త్ర చికిత్సల కోసం నరహరి బసంత్ నగర్ లో పెద్ద ఆసుపత్రి కట్టించినట్లు తెలిపారు. ఉన్నత చదువులతో పాటుగా ఉపాధి కల్పనలో పెద్ద, పెద్ద కార్పొరేటు కంపెనీల ద్వారా ఉద్యోగ అవకాశాలకోసం క్యాంప్ లు కూడా ఫౌండేషన్ ద్వారా ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

కృత్రిమ కాలు అమర్చడం కోసంబాధితుల పక్షాన ఫౌండేషన్ ను సంప్రదించిన మాజీ వైస్ ఎంపిపి తుమ్మనపల్లి శ్రీనివాసరావ్ మరియు న్యాయవాది బీజేపీ మాజీ మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి లకు ధన్యవాదములు తెలిపారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ తాళ్ల తిరుపతి, కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు మోరపల్లి రమణారెడ్డి,వార్డు సభ్యులు చెన్నబోయిన రవి,పాశం రాఘవరెడ్డి, ఎల్లపల్లి స్వామి, జక్కుల శ్రీనివాస్, జనార్ధన్ రావు,రవికుమార్, వరుణ్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY
గురువారం 16, ఏప్రిల్ 2026




# భైంసా బస్టాండ్‌లో ఆకట్టుకున్న అగ్నిమాపక విన్యాసాలు

**అగ్నిప్రమాదాల నివారణపై ప్రయాణికులకు అవగాహన**

**- ఫైర్ సిబ్బంది ప్రదర్శనలకు విశేష స్పందన**

**నిర్మల్, అక్షిత బ్యూరో:** భైంసా ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో బుధవారం అగ్నిమాపక వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం జరుపుకునే ఈ వారోత్సవాలు ఈ నెల ఏప్రిల్ 14 నుంచి 20 వరకు కొనసాగనున్నాయి. ఈ కార్యక్రమంలో భాగంగా అగ్నిప్రమాదాల నివారణపై ప్రయాణికులకు అవగాహన కల్పించారు. అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ముందస్తు చర్యలపై ఫైర్ సిబ్బంది ప్రత్యక్ష ప్రదర్శనలు ఇచ్చారు. సిలిండర్ లీకేజీ, విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వంటి ప్రమాదాల సమయంలో ఎలా స్పందించాలో వివరించారు.

ఈ సందర్భంగా ఫైర్ సిబ్బంది చేసిన అగ్నిమాపక విన్యాసాలు అక్కడున్న వారిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఫైర్ ఆఫీసర్ ఎస్ఎఫ్ఓ రాజారాం, ఆర్టీసీ డిపో మేనేజర్ హరిప్రసాద్ పాల్గొని మాట్లాడారు. ప్రమాద సమయాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, చిన్న నిర్లక్ష్యమే పెద్ద ప్రమాదాలకు దారితీస్తుందని వారు హెచ్చరించారు.

ప్రజల భద్రత కోసం ఇలాంటి అవగాహన కార్యక్రమాలు ఎంతో అవసరమని అధికారులు తెలిపారు.

# ఇంటర్ ఫలితాల్లో విద్యార్థుల ఉత్తీర్ణత

**అభినందించిన ప్రభుత్వ విప్**

**మహబూబ్ నగర్, అక్షిత న్యూస్:** మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన ప్రతిభ జూనియర్ కాలేజ్ విద్యార్థులు ఇటీవల ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించడం పట్ల ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కళాశాలకు చెందిన 35 మంది విద్యార్థులు, అధ్యాపకులు, కళాశాల యాజమాన్యం హాజరయ్యారు. వారిలో 468/470 మార్కులు సాధించిన 8 మంది విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి అందరి ప్రశంసలు అందుకున్నారు. కాలేజ్‌లో 80 శాతం పాస్ పర్సంటేజ్ నమోదు కావడం గమనార్హం. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించేందుకు కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు.




విద్య అనేది వ్యక్తి జీవితాన్ని మార్చే శక్తివంతమైన ఆయుధం అని, ప్రతి విద్యార్థి దాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. అభ్యాసంలో నిబద్ధత, క్రమశిక్షణ ఉంటే ఎలాంటి ఉన్నత శిఖరాలనైనా అధిరోహించవచ్చని ఆయన అన్నారు. విద్యార్థుల విజయాల్లో తల్లిదండ్రులు, అధ్యాపకుల పాత్ర ఎంతో కీలకమని, వారి కృషి వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**రోడ్డు భద్రత అందరి బాధ్యత**

# నియమాలు పాటిస్తే ప్రాణాలు కాపాడవచ్చు

**హ్యూమన్ చైన్ ద్వారా రోడ్డు భద్రతపై బలమైన సందేశం**

**పిల్లల చేత హెల్మెట్ ప్రాముఖ్యతపై కుటుంబాల్లో చైతన్యం**

**అరైవ్ అలైవ్ ద్వార ప్రజల్లో రోడ్డు భద్రత కార్యక్రమం**

**కొత్తకోట సీఐ రాంబాబు**




**వనపర్తి, అక్షిత ప్రతినిధి:** రోడ్డు భద్రత అందరి బాధ్యత నియమాలు పాటిస్తే ప్రాణాలు కాపాడవచ్చని, హ్యూమన్ చైన్ ద్వారా రోడ్డు భద్రతపై బలమైన సందేశం అందించగలమని సీఐ రాంబాబు అన్నారు. బుధవారం వనపర్తి జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత ప్రత్యేక కార్యక్రమం మూడవ రోజు పిల్లల రోడ్డు భద్రత దినోత్సవం సందర్భంగా కొత్తకోట పట్టణంలోని కోత్తకోట చౌరస్తాలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల, శ్రీనిధి గ్లోబల్ స్కూల్, బెస్ట్ గ్రామర్ స్కూల్, విద్యార్థులతో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించి, విద్యార్థులకు రోడ్డు భద్రత నియమాల ప్రాముఖ్యతను వివరించారు. చిన్న వయస్సులోనే రోడ్డు భద్రత నియమాలను తెలుసుకొని వాటిని కచ్చితంగా పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని అవగాహన కల్పించారు. ఈ సందర్బంగా సీఐ మాట్లాడుతూ విద్యార్థులు తమ తల్లిదండ్రులకు ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి అనే విషయంపై అవగాహన కల్పించాలని సూచించారు. హెల్మెట్ వినియోగం లేకపోవడం వల్ల జరిగే ప్రమాదాలలో వనపర్తి జిల్లాలో ప్రతి సంవత్సరం ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారు అని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి తమ తల్లిదండ్రులకు హెల్మెట్ కొనివ్వమని లేఖలు రాయడం ద్వారా కుటుంబ స్థాయిలో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించవచ్చని అలాగే విద్యార్థులకు రోడ్డు దాటేటప్పుడు జీబ్రా క్రాసింగ్ వినియోగించడం ట్రాఫిక్ సిగ్నల్స్‌ను గౌరవించడం



స్కూల్‌కు వెళ్లే సమయంలో ఇరుపక్కల చూసుకొని జాగ్రత్తగా దాటడం ద్విచక్ర వాహన దారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించడం కారులో ప్రయాణించే సమయంలో సీట్‌బెల్ట్ వినియోగించడం.. స్కూల్ బస్సులో ఎక్కడం, దిగడం సమయంలో పాటించాల్సిన భద్రతా నియమాలు వంటి అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో కలిసి రోడ్డు భద్రతపై సందేశం ఇచ్చే విధంగా కొత్తకోట రోడ్డులో హ్యూమన్ చైన్ నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కొత్తకోట ఎస్సై, శివానందం, కొత్తకోట మున్సిపల్ చైర్మన్, అరుణ, మున్సిపల్ వైస్ చైర్మన్ పల్లవి, మున్సిపల్ కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు సీనియర్ సిటిజన్లు, పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.




# ఐఐటీ విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

**- ఎంపీడీవో జలంధర్ రెడ్డి**

**వలిగొండ/ అక్షిత న్యూస్:** మండల కేంద్రంలోని గాయత్రి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు ఐఐటి దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల ప్రజా పరిషత్ అధికారి జలంధర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ఒకప్పుడు ఐఐటి అనేది పట్టణాలకు టౌన్‌లకు మాత్రమే పరిమితమై చాలా వ్యయంతో కూడుకున్న చదువుగా ఉండేది ఇప్పుడు దానిని మండల స్థాయికి తీసుకొచ్చిన ఘనత గాయత్రి పాఠశాలకు దక్కింది అని కొనియాడారు రానున్న రోజుల్లో పోటీ ప్రపంచానికి తట్టుకొని నిలబడేటట్లు విద్యార్థులకు ఐఐటి ఎంతో సహాయ పడుతుందని అన్నారు అదేవిధంగా విద్యార్థులు ప్రతి సంవత్సరం ఐఐటి విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు ఐఐటిని తీసుకువచ్చిన గాయత్రి పాఠశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో గాయత్రి హై స్కూల్ చైర్మన్ తవటం నరహరి వైస్ చైర్మన్ పనుమటి మురళీధర్ రెడ్డి కరస్పాండెంట్ భీమిడి యాదిరెడ్డి వైస్ ప్రిన్సిపల్ కొంతం బిక్షపతి ఆర్గనైజింగ్ సెక్రటరీ పాలకుర్ల వెంకటేశం ప్రిన్సిపల్ అనురాధ భీమిడి కవిత రమాదేవి ఐఐటి ఉపాధ్యాయులు ముత్యాలు స్వామి సాయి తేజ ఉపాధ్యాయిని ఉపాధ్యాయుల బృందం తదితరులు పాల్గొన్నారు.

# "సురక్షితంగా చేరండి" కార్యక్రమం మూడవ రోజు...

**విద్యార్థుల్లో ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంపు**

**నిర్మల్, అక్షిత బ్యూరో:** భైంసా పట్టణంలో నిర్వహిస్తున్న "సురక్షితంగా చేరండి" రోడ్ సేఫ్టీ ప్రోగ్రామ్ మూడవ రోజును పురస్కరించుకొని, చిల్డ్రన్స్ రోడ్ సేఫ్టీ డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవి స్కూల్ సమీపంలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం




ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం "ఏ ఎస్ పి" రాజేష్ మీనా, (ఐ పీ ఎస్)ఆధ్వర్యంలో జరిగింది. విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాల్సిన అవసరాన్ని వివరించారు. ముఖ్యంగా హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ వినియోగం, ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు రోడ్డు భద్రతపై మానవహారం నిర్వహించి సందేశాన్ని ప్రజలకు చేరవేశారు. అలాగే రోడ్డు నియమాలను తప్పకుండా పాటిస్తామని ప్రమాణం చేశారు."సురక్షితంగా చేరండి" అనే ఆకారంలో కూర్చొని ప్రత్యేక ప్రదర్శన ఇచ్చి అందరినీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

### ఎమ్మెల్యే సహకారంతో...

# సీసీ రోడ్ పనులు ప్రారంభం

**కల్వకుర్తి, అక్షిత ప్రతినిధి:** నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మున్సిపాలిటీ 11వ వార్డులో కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారంతో మంజూరైన సీసీ రోడ్ పనులను బుధవారం మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారంతో మున్సిపాలిటీ లోని అన్ని వార్డులలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని మున్సిపల్



అభివృద్ధికి సహకరిస్తున్న ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ శానవాజ్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పుస్తకాల రాహుల్,కౌన్సిలర్ రామకృష్ణ,నాజీయా మక్బుల్, నాయకులు పాండు రంగారెడ్డి,ఆంజనేయులు,తదితరులు ఉన్నారు.

### నిర్మల్‌లో ఓపెన్ పరీక్షల

# నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

**అధికారులకు అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్ల ఆదేశాలు**

**విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చర్యలు**

**నిర్మల్, అక్షిత ప్రతినిధి:** నిర్మల్ జిల్లాలో పదో తరగతి, ఇంటర్మీడియట్ ఓపెన్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అధికారులను ఆదేశించారు. బుధవారం తన ఛాంబర్లో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 20 నుంచి 27 వరకు రెండు విడతల్లో పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2:30 నుంచి సాయంత్రం 5:30 వరకు పరీక్షలు జరుగుతాయని వెల్లడించారు.



పరీక్షల నిర్వహణలో ఎలాంటి లోపాలు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, పరీక్ష కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూచించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేశారు. శాంతియుత వాతావరణంలో పరీక్షలు జరిగేలా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆయన కోరారు.

### గుంత తవ్వి పూడ్చకపోవడంతో

# ప్రమాదం ముప్పు

**ఆసిఫాబాద్, అక్షిత ప్రతినిధి:**

కాగజ్‌నగర్ పట్టణంలోని తిరందాజ్ టాకీస్ సమీపంలో సంగీత మొబైల్ ఎదురుగా మిషన్ భగీరథ పైప్‌లైన్ పనుల కోసం తవ్విన గుంతను 10 రోజులుగా పూడ్చకపోవడంతో ప్రమాదకర పరిస్థితి నెలకొంది. టర్నింగ్ వద్ద ఉండటంతో వాహనదారులు, పాదచారులు గుంతలో పడే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే స్పందించి గుంతను పూడ్చి ప్రమాదాలు నివారించాలని ప్రజలు అధికారులను కోరుతున్నారు.







# విద్యార్థులతో మానవహారం, రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ మరియు అవగాహన

**- జిల్లా ఎస్పీ డి.జానికి**

**మహబూబ్ నగర్, అక్షిత న్యూస్:** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా, మహబూబ్‌నగర్ జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం ప్రభుత్వ పాఠశాల, పోలీస్ లైన్ నందు నిర్వహించబడింది.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి.జానకి, విద్యార్థులతో కలిసి మానవహారం ఏర్పాటు చేసి, రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలు ప్రధానంగా నిర్లక్ష్యం, అధిక వేగం మరియు ట్రాఫిక్ నియమాలను పాటించకపోవడం వల్ల జరుగుతున్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ వినియోగించడం, ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని సూచించారు.

అలాగే చిన్న వయస్సు నుండే విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించడం ఎంతో అవసరమని, వారు బాధ్యత గల పౌరులుగా ఎదగాలని పేర్కొన్నారు. విద్యార్థులు ఇక్కడ తెలుసుకున్న రోడ్డు భద్రత నియమాలను తమ ఇళ్లలో తల్లిదండ్రులకు కూడా తెలియజేసి, వారితో చర్చించి, తూచా తప్పకుండా పాటించేలా ప్రోత్సహించాలని జిల్లా సూచించారు.

ఈ కార్యక్రమంలో విద్యార్థులతో రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించబడింది.

రోడ్డు భద్రతపై ముఖ్య సూచనలు ("అరైవ్ అలైవ్" కార్యక్రమం)

ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలి

రెండు చక్రాల వాహనదారులు హెల్మెట్ ధరించాలి

నాలుగు చక్రాల వాహనదారులు సీట్ బెల్ట్ వినియోగించాలి

అధిక వేగంతో వాహనం నడపకూడదు

మద్యం సేవించి డ్రైవింగ్ చేయరాదు

డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగం నివారించాలి

పాదచారులు జీబ్రా క్రాసింగ్ వద్ద మాత్రమే రోడ్డు దాటాలి

జిల్లా పోలీసుల "అరైవ్ అలైవ్" కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరూ సురక్షితంగా గమ్యస్థానానికి చేరుకోవాలని, రోడ్డు భద్రతను జీవితంలో భాగంగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి వెంకటేశ్వర్లు, టూ టౌన్ ఇన్స్పెక్టర్ యజాదుద్దీన్ మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# అంగన్‌వాడి పోషణ పక్షం యాక్టివేషన్ ప్రారంభం..

**- బాలల ఆరోగ్యానికి ప్రత్యేక దృష్టి**

**భద్రాద్రి కొత్తగూడెం /అక్షిత బ్యూరో:** గ్రామీణ ప్రాంతాల్లో పిల్లలు, గర్భిణీలు, బాలింతల పోషణ స్థితిని మెరుగుపరచడం లక్ష్యంగా అంగనవాడి కేంద్రాల్లో "పోషణ పక్షం యాక్టివేషన్" కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. దేశవ్యాప్తంగా అమలు చేస్తున్న పోషణ అభియాన్ లో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా అంగనవాడి కేంద్రాలలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు, పోషకాహార ప్రదర్శనలు, తల్లిదండ్రులకు శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నారు. చిన్నారుల పెరుగుదలపై ప్రత్యేకంగా దృష్టి పెట్టి, బరువు, ఎత్తు కొలిచి ఆరోగ్య పరిస్థితిని అంచనా వేస్తున్నారు.ఆశా వర్కర్లు, అంగనవాడి సిబ్బంది గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి పోషకాహార ప్రాముఖ్యతను వివరించారు. గర్భిణీ స్త్రీలు తగిన పోషకాహారం తీసుకోవడం, బాలింతలు శిశువులకు తల్లిపాలు ఇవ్వడం వంటి అంశాలపై అవగాహన కల్పిస్తున్నారు. స్థానిక అధికారులు మాట్లాడుతూ, ఈ



పోషణ పక్షం ద్వారా పోషకాహార లోపాన్ని తగ్గించి, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణమే లక్ష్యమని తెలిపారు. ప్రజల సహకారంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం ద్వారా గ్రామాల్లో ఆరోగ్యంపై అవగాహన పెరుగుతూ, పిల్లల భవిష్యత్తు మరింత బలంగా మారుతుందని ఆశాభావం వ్యక్తమవుతోంది. సి డి పో జయలక్ష్మి, సూపర్వైజర్ పద్మ,.అంగన్వాడి టీచర్ సుమలత, తదితరులు పాల్గొన్నారు.

# భైంసాలో ఫూలే నగర్ గల్లీవాసుల ఆందోళన

**హాస్పిటల్ వ్యర్థాలతో ఆరోగ్య సమస్యల భయం**

**బయోమెడికల్ వేస్ట్ నిబంధనలు అమలు చేయాలని డిమాండ్**

**నిర్మల్, అక్షిత బ్యూరో:** భైంసా పట్టణంలోని ఫూలే నగర్ గల్లీ వాసులు బుధవారం ఆందోళనకు దిగారు. తమ కాలనీ సమీపంలో ఉన్న ఓ వెంచర్‌లో ఖాళీ ప్రదేశంలో పరిసర ప్రాంతాల హాస్పిటల్ యాజమాన్యాలు వైద్య వ్యర్థాలను పడేస్తున్నారని ఆరోపించారు. ఈ వ్యర్థాల కారణంగా కాలనీలో దుర్వాసన వ్యాపిస్తూ, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా డెంగీ, మలేరియా వంటి వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. అదే విధంగా, వెంచర్‌లోని కొన్ని ప్లాట్లలో గుంతలు తవ్వి వదిలిపెట్టడంతో అవి ప్రమాదకరంగా మారాయని, పిల్లలు, వృద్ధులకు ప్రమాదం సంభవించే అవకాశం ఉందని చెప్పారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ,



హాస్పిటల్‌ల నుండి వచ్చే బయోమెడికల్ వ్యర్థాలను నిర్దిష్ట నిబంధనల ప్రకారం నిర్వహించడం తప్పనిసరి అని తెలిపారు. బయోమెడికల్ వేస్ట్ మేనేజ్‌మెంట్ రూల్స్ ప్రకారం ఆసుపత్రులు తమ వ్యర్థాలను అనుమతించిన ఏజెన్సీల ద్వారా శుద్ధి చేసి, సురక్షితంగా పారవేయాలని, లేదా మున్సిపల్ శాఖకు అప్పగించాలని పేర్కొన్నారు. కానీ ఇక్కడ నిబంధనలను పాటించకుండా ఎక్కడ పడితే అక్కడ వ్యర్థాలు వేయడం వల్ల ప్రజల ఆరోగ్యం ప్రమాదంలో పడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే సంబంధిత హాస్పిటల్ యాజమాన్యాలపై చర్యలు తీసుకుని, బయోమెడికల్ వేస్ట్ నిర్వహణపై కఠినంగా నిబంధనలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా భైంసా మున్సిపల్ అధికారులు స్పందించి వెంటనే వ్యర్థాలను తొలగించి, గుంతలను పూడ్చివేసి, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఫూలే నగర్ గల్లీ వాసులు కోరారు.

People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక
గురువారం 16, ఏప్రిల్ 2026

# ఖమ్మంలో ఘనంగా సమాజ సేవకులు పల్లా కిరణ్ పుట్టినరోజు వేడుకలు

**ఖమ్మం/అక్షిత బ్యూరో:** ప్రజా బాంధవుడు పేదల పక్షపాతి ప్రముఖ సమాజ సేవకుడు పల్లా కిరణ్ పుట్టినరోజు సందర్భంగా పల్లా కిరణ్ సైన్యం ఆధ్వర్యంలో అనాధలకు నిరుపేదలకు అభాగ్యులకు వృద్ధులకు పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు వారి మధ్యలోనే పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు.



ఖమ్మం నగరంలో ప్రముఖ సమాజ సేవకుడు పల్లా కిరణ్ పుట్టినరోజు సందర్భంగా పల్లా కిరణ్ బాటలో నడుస్తూ పల్లా కిరణ్ సైన్యం ఆధ్వర్యంలో సెయింట్ మేరీస్ అనాధ బాలికల ఆశ్రమంలో అనాధ పిల్లల సమక్షంలో బర్త్డే కేక్ కట్ చేసి పిల్లలకు రుచికరమైన అల్పాహారం ఏర్పాటు చేయడం జరిగింది.

మిషన్ హాస్పిటల్ ప్రాంగణంలో అనాధ వృద్ధుల ఆశ్రమంలో వృద్ధులకు ఉచితంగా కాటన్ చీరలు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం గవర్నమెంట్ హాస్పిటల్లో క్షయ క్యాన్సర్ వ్యాధులతో బాధపడుతున్న నిరుపేద పేషెంట్స్ కు పండ్లు పంపిణీ చేయడం జరిగింది.అదేవిధంగా రోడ్డు పక్కన గుడిసెలు వేసుకొని నివసిస్తున్న ఎవరూ లేని నిరుపేద మహిళలకు బియ్యం నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పల్లా కిరణ్ సైన్యం సభ్యులు 50 మంది వరకు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పల్లా కిరణ్ సైన్యం సభ్యులను ప్రశంసలు కురిపిస్తూ ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా పల్లా కిరణ్ మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా వివిధ వర్గాల ప్రజల కోసం అనేక సేవా కార్యక్రమాలు ఉదాహరణకు సంవత్సరానికి 2 రెండు సార్లు ఉచిత మోగా వైద్య శిబిరం నిర్వహించుట కరోనా సమయంలో 3000



మందికి మామిడికాయ పచ్చడి పంపిణీ, ప్రైవేటు టీచర్స్ మరియు పేదలకు బియ్యం నిత్యవసర సరుకులు పంపిణీ వరదల సమయంలో నిత్యం అందుబాటులో ఉంటూ వరద బాధితులకు ఆహారం నీరునిత్యవసర సరుకులు బట్టలు పంపిణి ఇలా అన్ని వర్గాల ప్రజలకు అనేక సందర్భాల్లో అన్న దానాలు నిరుపేద విద్యార్థిని విద్యార్థులకు ప్రాథమిక ఉన్నత విద్య కొరకు ఆర్థిక సహాయం. వృద్ధులకు వికలాంగులకు మహిళలకు అనాధ బాలబాలికలకు యువతకు నిత్యం అనేక విధాలుగా అండగా ఉంటూ సహాయ సహకారాలు అందిస్తు అండగా ఉండడం సంతోషంగా ఉన్నదని వ్యక్తం చేశారు.

## జనచైతన్య ఎస్సీ, ఎస్టీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో

# అంబేద్కర్ జయంతి వేడుకలు..

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి:** గోపి నగర్ జనచైతన్య ఎస్సీ, ఎస్టీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలు అత్యంత ఘనంగా, కన్నుల పండుగలా నిర్వహించబడ్డాయి.ఈమహోత్సవాన్ని సంఘ అధ్యక్షులు బజార్ ఘట్ రమేష్ , కమిటీ సభ్యుల సహకారంతో ఎంతో ప్రతిష్టాత్మకంగా, అంగరంగ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమ ప్రాంగణం మొత్తం అంబేద్కర్ చిత్రపటాలతో, జెండాలతో అలంకరించబడగా, భక్తి, గౌరవభావాలతో నిండిన వాతావరణం నెలకొంది.

ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే, పి ఎ సి చైర్మన్ అరికెపూడి గాంధీ , మాజీ జడ్పీ చైర్మన్ పట్నం సునీత మహేందర్ రెడ్డి లు విచ్చేసి కార్యక్రమాన్ని శోభాయమానంగా మార్చారు. మాజీ కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్ , జగదీశ్వర్ గౌడ్ , మాజీ కౌన్సిలర్ కొల్లూరు భరత్ , సీనియర్ నాయకులు రఘునాథ రెడ్డి , కొల్లూరి పద్మారావు, మారబోయిన రాజు యాదవ్, టీఆర్ఎస్ సీనియర్ నాయకులు మారబోయిన రవి యాదవ్ , ఇతర స్థానిక నాయకులు, ప్రముఖులు కూడా పాల్గొని కార్యక్రమాన్ని మరింత వైభవంగా తీర్చిదిద్దారు.ఈ సందర్భంగా అధ్యక్షులు బజార్ ఘట్ రమేష్ ప్రసంగిస్తూ, అంబేద్కర్ భారత సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి చేసిన అపారమైన సేవలను స్మరించారు. ఆయన రచించిన భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు, సమాన అవకాశాలు కల్పించే దిశగా మార్గదర్శకంగా నిలిచిందని తెలిపారు. అలాగే హిందూ కోడ్ బిల్ ద్వారా మహిళలకు సమాన హక్కులు కల్పించడం, ఓటు హక్కు ద్వారా ప్రజాస్వామ్యానికి బలమైన పునాది వేయడం, కార్మిక చట్టాల రూపకల్పన, రిజర్వేషన్ విధానం





అమలు వంటి అనేక విప్లవాత్మక మార్పులను అంబేద్కర్ తీసుకువచ్చిన విషయాన్ని వివరంగా వెల్లడించారు. వారి ఆశయాలు ప్రతి ఒక్కరి జీవితంలో ఆచరణలో ఉండాలని, సమానత్వం, సామాజిక న్యాయం, విద్యాభివృద్ధి వంటి విలువలను ముందుకు తీసుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా యువతలో అవగాహన పెంపొందించడం, సమాజంలో ఐక్యతను బలోపేతం చేయడం ప్రధాన లక్ష్యమని తెలిపారు.

కార్యక్రమం అనంతరం విచ్చేసిన అతిథులు, సభ్యులు, స్థానిక ప్రజలందరికీ భోజన వసతి ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, మహిళలు, యువత, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అంబేద్కర్‌కి తమ గౌరవాన్ని చాటుకున్నారు. మొత్తం కార్యక్రమం ఎంతో విజయవంతంగా, ఉత్సాహభరితంగా ముగిసింది.

# ఫ్లైఓవర్ కింద అక్రమ టెలాల తొలగింపులో అసమానత...

### ఆగ్రహం వ్యక్తం చేస్తున్న పట్టణవాసులు

**ఆసిఫాబాద్, అక్షిత ప్రతినిధి:** కాగజ్‌నగర్ పట్టణంలో రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి కింద రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా మున్సిపల్ అధికారులు చేపట్టిన అక్రమ టెలాల తొలగింపు చర్యలు వివాదాస్పదంగా మారాయి. ఫ్లైఓవర్ కింద ఒక పక్కన ఉన్న టెలాలను మాత్రమే తొల గించి, మరో పక్కన ఉన్న అక్రమ టెలాలను అలాగే వదిలివేయడం పై స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.



రోడ్డు విస్తరణలో సమానత్వం పాటించాల్సిన అవసరం ఉన్నప్పటికీ, ఎంపిక చేసి చర్యలు తీసుకోవడం సరైంది కాదని పట్టణవాసులు అభిప్రాయ పడుతున్నారు. ఒక పక్కన మాత్రమే తొలగించడం వల్ల ట్రాఫిక్ సమస్యలు అలాగే కొనసాగుతున్నాయని తెలిపారు. అక్రమ టెలాల తొలగింపులో వివక్ష చూపకుండా, ఫ్లైఓవర్ కింద ఉన్న అన్ని అక్రమ నిర్మాణాలను, మరియు పెద్ద పెద్ద వెహికల్ పార్కింగ్ లు పూర్తిగా తొలగించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అధికారులు వెంటనే స్పందించి సమగ్ర చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



# దారారం గ్రామంలో అన్నప్రాసన

### - గ్రామ సర్పంచ్ లౌడియా శ్రీనివాస్

**అచ్చంపేట, అక్షిత ప్రతినిధి:** లింగాల మండల పరిధిలోని ధారారం గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో అన్న ప్రసన్న కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ లావుడియా శ్రీనివాస్ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రం కు ప్రతి చిన్నారి పంపాలని. ప్రభుత్వం నుండి వచ్చే పౌష్టికాహారం తప్పనిసరిగా తీసుకోవాలని. గర్భిణీ స్త్రీలు బాలింతలు పౌష్టికాహారం తప్పనిసరిగా తీసుకోవాలని. మధ్యాహ్న భోజనము అంగన్వాడి కేంద్రంలో చేయాలని తదితర విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ దమయంతి. సూపర్వైజర్ గిరిజ. అంగన్వాడీ టీచర్లు తిరుపతమ్మ సుజాత తోపాటు పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కళాశాలల్లో చదివించండి

### అఖిలపక్షం ఐక్య వేదిక కన్వీనర్ సతీష్ యాదవ్


**వనపర్తి, అక్షిత ప్రతినిధి:** ప్రభుత్వ కళాశాలోనే చదివించాలని అఖిలపక్షం ఐక్య వేదిక కన్వీనర్ సతీష్ యాదవ్ పిలుపునిచ్చారు. బుధవారం ప్రభుత్వ ఉర్దూ మీడియం కళాశాలలో అత్యధిక మార్పులు తెచ్చుకున్న విద్యార్థినిలకు అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు డా సతీష్ యాదవ్



సన్మానం చేస్తూ వారికి స్వీటు తినిపించారు. ప్రభుత్వ కళాశాలలో ఉన్న విద్యార్థినిలు ఎంపీపీ సెకండియర్ 930/1000, ఎంపీసీ ఫస్టియర్ 459/470, సిఈసి సెకండ్ ఇయర్ 849/1000 మార్కులు దాదాపు 85శాంతం నుండి 95శాతం పైగా తెచ్చుకున్న విద్యార్థినిలకు శుభాకాంక్షలు తెలుపుతూ ప్రతి ఒక్కరూ ప్రభుత్వ కళాశాలలో చదివి ఆదర్శవంతంగా ఉండాలని విద్యార్థినీ విద్యార్థులకు సతీష్ యాదవ్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అమర్నాథ్ యాత్రికులకు ఆరోగ్య పరీక్షలు తప్పనిసరి..

**కరీంనగర్, అక్షిత బ్యూరో:** అమర్నాథ్ యాత్ర-2026 కు సంబంధించి యాత్రకు వెళ్ళ దలిచే భక్తులు తప్పనిసరి ఆరోగ్య దృవీకరణ పత్రం ని కరీంనగర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో పొందవచ్చని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వీరారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఈ యాత్రకు వెళ్లాలనుకునే భక్తులకు ఈ సర్టిఫికెట్ తప్పనిసరి అని, కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలోని ప్రత్యేక వైద్యుల ఆధ్వర్యంలో యాత్రికులకు పరీక్షలు నిర్వహించి ఆరోగ్య దృవీకరణ పత్రం అందజేస్తామని తెలిపారు.







## ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే పేషెంట్లకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలి

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు

**యాదాద్రి భువనగిరి, అక్షిత న్యూస్:** బుధవారం భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఆసుపత్రి లోని ప్రతి విభాగాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. ఆసుపత్రిలో వైద్యులు మరియు సిబ్బంది ఎంత మంది విధులు నిర్వహిస్తు న్నారని సంబంధిత



అధికారు లను అడిగి తెలుసుకుని రిజిస్టర్లను చెక్ చేశారు. డాక్టర్లు, సిబ్బంది అందరూ సమయపాలన పాటించాలన్నారు. ఆసుపత్రికి వచ్చే పేషెంట్లకు అందు బాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలు అందించాలని అన్నారు .ప్రతిరోజు ఓ.పికి ఎంతమంది వస్తున్నారని ఓ.పి రిజిస్టర్‌ను పరిశీలిం చారు. అదనపు కలెక్టర్ ఆసుపత్రి ఆవరణలో తిరుగుతూ పేషంట్ల వద్దకు వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితులను గురించి అడిగి తెలుసుకున్నారు, వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండి మెరుగైన చికిత్సలు అంది స్తున్నారా అని ఆసుపత్రికి వచ్చిన పేషంట్లను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి వచ్చిన రోగుల తో అదనపు కలెక్టర్ మాట్లాడారు డాక్టర్లు, సిబ్బంది మంచిగా చూస్తున్నారా అని ఆరా తీశారు. అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలన్నారు.ఆసుపత్రి పరిసర ప్రాంతాలను ప్రతిరోజు శుభ్ర పరచాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఏఐసీసీ సభ్యులు మహమ్మద్ జావేద్ దుర్మరణం

### -ఖమ్మం నుంచి హైదరాబాద్‌కు వెళుతుండగా పిల్లలమర్రి వద్ద రోడ్డు ప్రమాదంలో జావేద్ మృతి

**ఖమ్మం/అక్షిత బ్యూరో:** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ నగర అధ్యక్షులు ఏఐసీసీ సభ్యులు మహమ్మద్ జావిద్ (56)రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఖమ్మం నుంచి హైదరాబాద్‌కి వెళుతుండగా పిల్లలమర్రి





వద్ద హైవే ప్రాంతంలో కారు అదుపుతప్పి డివైడర్‌ని ఢీకొట్టడంతో జరిగిన రోడ్డు ప్రమాదంలో తలకు తీవ్ర గాయమై మహమ్మద్ జావిద్ మృతి చెందారు.కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్న పదేళ్లు ఖమ్మం నగర అధ్యక్షుడిగా ప్రభుత్వంపై ఎన్నో పోరాటాలు చేశారు. ఖమ్మం ఎమ్మెల్యేగా కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసే సమయంలో ఖమ్మం సీటు త్యాగం చేయాల్సి వచ్చింది. రాష్ట్రస్థాయిలో నామినేటెడ్ పోస్ట్ కోసం ఎదురు చూస్తున్న సమయంలో అనుకోకుండా ప్రమాదంలో మృతి చెందారు. జావిద్ మృతి పట్ల మంత్రులు మల్లు భట్టి విక్రమార్క తుమ్మల నాగేశ్వరావు పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.

## ప్రజల ప్రాణ రక్షణకు రోడ్డు భద్రతా నియమాల అమలు కీలకం

### - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి, అక్షిత ప్రతినిధి:** ప్రజల ప్రాణ రక్షణకు రోడ్డు భద్రతా నియమాల అమలు  త్యంత ముఖ్యమని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పేర్కొన్నారు. బుధవారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న 'అరైవ్ అలైవ్' రోడ్డు భద్రత కార్యక్రమంలో భాగంగా నాగవరం రవాణా శాఖ కార్యాలయం ఆర్టీవోలో ఆటో డ్రైవర్ల కోసం ఏర్పాటు చేసిన కంటి పరీక్ష శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కింద 'అరైవ్ అలైవ్' రోడ్డు భద్రత కార్యక్రమాలను నిర్దేశించిన ప్రణాళికా ప్రకారం నిర్వహించాలని అధికారులకు సూచించారు. రోడ్డు భద్రత నియమాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని పేర్కొన్నారు.

రోడ్డు భద్రత నిబంధనలను కఠినంగా అమలు చేయాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని ఆటో డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.



ప్రజల ప్రాణ భద్రతకు రోడ్డు నియమాల అమలు అత్యంత ముఖ్యమని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డి టీ ఓ మానస, సంబంధిత అధికారులు, రవాణా శాఖ సిబ్బంది, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## నిరుపేదకు వైద్యమే అంబేద్కర్‌కు అసలైన నివాళి

### విశ్వహిందూ పరిషత్ క్షేత్ర సేవా ప్రముఖ్ బండారి రమేష్

**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి:**

షాద్ నగర్ అంబేద్కర్ కాలనీలో విశ్వహిందూ పరిషత్ సేవా విభాగం ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో

నిరుపేదల ఆరోగ్యమే రాజ్యాంగ రచన ద్వారా ప్రజాస్వామ్య దేశానికి ప్రాణం పోసిన బాబా సాహెబ్ అంబేద్కర్ కు ఘనమైన నివాళి అని విశ్వహిందూ పరిషత్ ఆంధ్ర ,తెలంగాణ క్షేత్ర సేవ ప్రముఖ్ బండారి రమేష్ అన్నారు. షాద్ నగర పట్టణంలోని అంబేద్కర్ కాలనీలో నిరుపేదలకు విశ్వహిందూ పరిషత్ సేవా విభాగం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా శిబిరానికి హాజరైన వారికి ప్రముఖ వైద్యులు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని దేశవ్యాప్తంగా విశ్వహిందూ పరిషత్ ఈ వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. నిరుపేద ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మఠ మందిర ప్రాంత సహ ప్రముఖ్ మఠం రాజయ్య, భాగ్యవతి, జిల్లా సేవా ప్రముఖ్ వెంపటి



నాగేశ్వర్, పట్టణ అధ్యక్షుడు రంగయ్య తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. వైద్యులు శివానంద్, కార్తికేయ, మల్లిక, బుచ్చయ్య, వెంక టేష్, తిరుపతి, ఆంజనేయులు, పద్మనాభం తదితరులు పాల్గొన్నారు.



## దేవర కొండ బాలకృష్ణ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా బైక్ ర్యాలీ,మహాసభ

**శేరిలింగంపల్లి, అక్షిత ప్రతినిధి:** భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా నానక్రంగూడలో జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. దేవరకొండ బాలకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన బైక్ ర్యాలీ నానక్రంగూడ , ఖాజాగూడ , ఖాజాగూడ క్రాస్ రోడ్స్, రాయదుర్గం, గచ్చిబౌలి, ట్రిపుల్ ఐటీ జంక్షన్, విప్రో సర్కిల్ మీదుగా నానక్రంగూడ చేరుకుంది. తదనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభకు తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషనర్ దేశాల భూపాల్ విశిష్ట అతిథిగా హాజరయ్యారు. కళాకారులు అంబేద్కర్ స్మృతి గీతాలు ఆహుతులను సభకి హాజరైన ప్రజలను అమితంగా ఆకట్టుకున్నాయి.



ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ కృష్ణ రెడ్డి చిట్టేది పాల్గొన్నారు. ప్రొఫెసర్ జి ఆదినారాయణ, ప్రొఫెసర్ మద్దిలేటి పెద్ద సంఖ్యలో స్థానికులు పాల్గొన్నారు.

దేవరకొండ బాలకృష్ణ మాట్లాడుతూ మహనీయుల జయంతి సభలు నిర్వహించడంతో పాటుగా వారి జీవిత ప్రయాణంలోని వివిధ సంఘటనల నుండి యువత ప్రేరణ పొంది వారి జీవితాలని మార్చుకోవాలని సూచించారు. దేశాల భూపాల్ మాట్లాడుతూ నేటి సమాజం తమ పిల్లలతో నాణ్యమైన సమయాన్ని గడిపి వారిని ప్రయోజకులుగా తీర్చిదిద్దాలని, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. అంబేద్కర్ కేవలం మాల మాదిగలకు మాత్రమే నాయకుడు కాదని, వారి సేవల వల్ల మహిళలకి స్వేచ్ఛ, కార్మికులకు నియంత్రిత పని గంటలు, దేశానికి బలమైన ఆర్థిక వ్యవస్థ వచ్చాయని తెలిపారు.






# పోలీసులు వేధిస్తున్నారంటూ మహిళా ఆత్మహత్యాయత్నం

### నష్ట పోయిన బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశాము

### తప్ప మాకు సంబంధం లేదంటున్న ఏనుమాముల పోలీసులు

**వరంగల్, అక్షిత బ్యూరో:** రక్షించాల్సినటువంటి రక్షకభటులే నా ఆత్మహత్యాయత్నానికి కారణమని ఓ మహిళ ఆరోపణ. తను ఆత్మహత్యయత్నానికి పాల్పడానికి కారకులు మామునూరు. ఏసిపి,ఏనుమాముల సిఐ, ఎస్సై వీరి ముగ్గురే కారణమంటూ మొగుళ్ళపల్లి కి చెందిన లడే మాధవి భర్త తిరుపతి ప్రస్తుతం దేశాయిపేట (లక్ష్మీ మెగా టౌన్షిప్) నివాసులు కాగా తన భర్తను పోలీసులు తీసుకొని వెళ్లి 12 రోజులు కావస్తున్నా తన ఆచూకీ తెలియజేయకపోవడమే కాకుండా తనను తన బిడ్డను ఇబ్బందులకు గురి చేస్తున్నారని సూసైడ్ నోట్ రాసి ఆత్మహత్యయత్నానికి పాల్పడిన ఘటన వరంగల్ నగరంలో చోటు చేసుకుంది.

తన భర్త పై కేసు నమోదు చేయడమే కాకుండా తన కుటుంబం పై తన కూతురి పై కేసు నమోదు చేయడం వెనకాల మార్కెట్ వ్యాపారులు ఉన్నారని ఆరోపిస్తున్న బాధిత మహిళ. ఆరోపించింది.

### ఏనుమాముల పోలీసుల వివరణ

ఏనుమాముల వ్యవసాయ మార్కెట్లో వ్యాపారం చేస్తున్న గాయత్రి ట్రేడర్స్ నిర్వాహకురాలు లడే మాధవి భర్త తిరుపతి గత కొంత కాలంగా మార్కెట్‌లో వ్యాపారం చేస్తున్నారని మార్కెట్లో కొంతమంది వ్యాపారులను మోసం చేశారని వారికి ఇవ్వ వలసిన డబ్బులు సుమారు మూడు కోట్ల రూపాయలు ఇవ్వకుండా ఇబ్బందుల గురి చేస్తున్నారని ఈనెల 8న మార్కెట్ ముందు ధర్నా నిర్వహించి కేసు పెట్టారని బాధితుల ఫిర్యాదు మేరకు సదరు వ్యాపారుల మీద కేసు పెట్టాము తప్ప తమకు ఇలాంటి సంబంధం లేదని చట్ట ప్రకారం నడుచుకుంటామే తప్ప మిగతా విషయాలతో తమకు సంబంధం ఉండదని ఏనుమాముల పోలీసు వారు వివరణ ఇచ్చారు.







# పబ్లిక్ టాయిలెట్స్ నిత్యం తాళం..

### దుండిగల్ సర్కిల్‌లో చౌరస్తా వద్దజనాలు పరుగో పరుగు.

### స్వచ్ఛ తెలంగాణ స్వచ్ఛ దుండిగల్ శుభ్రమైన జీవితం మనకెంతో అవసరం.పేరుకేనా..?

### మరుగుదొడ్లకు ఎప్పటికీ తాళం... పట్టించుకునేది ఎవరు..

**మేడ్చల్,అక్షిత బ్యూరో:** 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ఒకవైపు, పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలి తడి పొడి చెత్త స్వచ్ఛ సర్వేక్షన్ ప్రజాపాలన కార్యక్రమాలు. నిర్వహిస్తున్నారు, కానీ దుండిగల్ సర్కిల్ లో పబ్లిక్ టాయిలెట్స్ మీద దృష్టి పెట్టండి సార్లు అంటూ ప్రజలు విమర్శిస్తున్నారు,స్వచ్ఛ తెలంగాణ స్వచ్ఛ సర్వేక్షన్ పేరుకే నా?దుండిగల్ సర్కిల్ సిఎంసి పరిధి లో మూడు డివిజన్ లో చౌరస్తాల వద్ద అక్కడక్కడ ప్రజలకు సౌకర్యాలకు ఉపయోగపడే పబ్లిక్ టాయిలెట్స్ ను అవసరాలకు వినియోగించుకోవాలని గత బిఆర్ఎస్ ప్రభుత్వం స్వచ్ఛ సర్వేక్షన్ పేరుతో కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయించి పబ్లిక్ టాయిలెట్స్ నిర్మించారు.అంత బాగానే ఉంది మరి కానీ ఎప్పుడు చూసిన మరుగు దొడ్లకు తాళం మేమిటి విమర్శలు వినిపిస్తున్నాయి,నిత్యం రద్దీగా ఉండే బహదూర్ పల్లి విలేజ్ లో వారంతపు సంత బహదూర్ పల్లి ప్రధాన రహదారి మల్లంపేట్ బస్ స్టాప్ ప్రక్కన రహదారి ఆనుకొని పబ్లిక్ టాయిలెట్స్ కు ఎప్పటికీ తాళం. జనాలు తాళం వేసి ఉండడంతో పబ్లిక్ టాయిలెట్స్ కు జనాలు పరుగో పరుగు పెడుతున్నారు.ఎప్పుడన్నా పై అధికారులు పరిశీలన కు వచ్చినప్పుడు అడా ఉడి చేసి ఆరుబాటం అంగులతో తీర్చిదిద్ది బాగుంది అనే విధంగా ఫోటోలకు ఫోజులుస్తారు ఎప్పటికి తాళం ఉండడంతో జనాలు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు




పబ్లిక్ టాయిలెట్స్‌ను పట్టించుకోని దుండిగల్ సర్కిల్‌లో ప్రజలకు అందుబాటులో ఉండే విధానంగా చూడాలని అధికారులను ప్రజలు కోరుతున్నారు..

# ఇంటర్ ఫలితాల్లో ఆకుల కావ్య ప్రతిభ

**అచంపేట్, అక్షిత ప్రతినిధి:** లింగాల మండలం వల్లభా పూర్ గ్రామానికి చెందిన ఆకుల స్వామి నందినిల కూతురు ఆకుల కావ్య ఇంటర్ ఎంపీసీ ప్రథమ సంవత్సరం లో 470 మార్కులకు 461 మార్కులు సాధించటం జరిగింది. రంగారెడ్డి జిల్లా కమ్మదనం గురుకుల కళాశాలలో చదువుతుంది. మరియు గత సంవత్సరం కూడ మన్న నూర్ గురుకుల పాఠశాలలో చదివి పదవ తరగతిలో 600 మార్కులకు గాను 559 మార్కులు సాధించి అమ్రాబాద్ మండలంలో ప్రథమ స్థానం రావటం జరిగింది. కావున నిరుపేద కుటుంబాన్నికి చెందిన ఆకుల కావ్య ఇంకా బాగా చదివి ఉన్నత స్థానంలో ఉండాలి గ్రామస్తులు కుటుంబ సభ్యులు కోరుకుంటున్నారు.



# మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌కు ఘనసన్మానం

**నంగునూరు, అక్షిత ప్రతినిధి:** నంగునూరు మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సాదుల పవన్ కుమార్ నియామకమైన సందర్భంగా డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజ్ యాదవ్ జిల్లా కాంగ్రెస్ పార్టీ



పక్షాన ఘనంగా సన్మానం చేసారు.ఈ సందర్భంగా నాగరాజ్ యాదవ్ మాట్లాడుతూ యన్ యస్ ఐ ,యూత్ కాంగ్రెస్, నాయకుడిగా పార్టీ బలోపేతం కోసం కష్టపడి పనిచేసిన పవన్ కు పదవి రావడం శు భసూచికం అన్నారు. ఈ సందర్భంగా మిఠాయిలు పంచి సంబరాలు జరిపినారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జక్కుల నాగరాజ్ యాదవ్, యండి గౌస్, కొంపల్లి విజయ్, అరవింద్, మల్లేశ, తదితరులు పాల్గొన్నారు.

# కన్న కూతురిని హత్య చేసిన తండ్రి

### భువనగిరి మండలం హనుమాపురంలో దారుణ ఘటన

### కూతురి గొంతు నులిమి హత్య చేసిన తండ్రి

**భువనగిరి /అక్షిత న్యూస్:**

భువనగిరి మండలంలోని హనుమాపురం గ్రామంలో కన్న తండ్రి తన రెండేళ్ల కూతుర్ని ఊపిరాడకుండా చేసి హత్య చేసిన దారుణమైన ఘటన చోటు చేసుకుంది. పూర్తి వివరాల ప్రకారం భువనగిరి మండలంలోని హనుమాపురం గ్రామానికి చెందిన శ్రీరాములు నాగరాణి ఇద్దరు దంపతులు. శ్రీరాములుకి మాటలు రావు, చెవులు వినపడవు. అనంతరం వీరికి రెండేళ్ల పాప కూడా ఉన్నది. గత కొంతకాలంగా భార్యాభర్తల మధ్య గొడవలు జరిగి తల్లిగారింటి వద్దే ఉంటుంది.



ఉగాది పండుగ తర్వాత నుంచి తల్లి గారి నుండి వచ్చి శ్రీరాములు వద్దే ఉంటున్నది. పాత గొడవలతో భార్యపై ఉన్న కోపంతో తన రెండేళ్ల కూతురుని ఊపిరాడకుండా చేసి హత్య చేసినట్లు కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. హత్య చేసిన అనంతరం పాప మృతదేహాన్ని తల్లి నాగరాణికి వీడియో కాల్ చేసి చూపించాడు. అదేవిధంగా శ్రీరాములు భువనగిరి రూరల్ పోలీస్ స్టేషన్ లో లొంగిపోయాడు. ఇట్టి విషయాన్ని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.